నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 10 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 10, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16


## మహిళలకు
## భద్రత.. భరోసా

ప్రతి జోన్‌కు ఒక ఉమెన్ పీఎస్

బాధిత మహిళలకు భరోసా కేంద్రాలు

దేశానికే ఐకాన్‌గా సీసీసీ భవనం

8లక్షల కెమెరాలతో నిరంతరం నిఘా

2






సనత్‌నగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నామినేషన్‌కు భారీగా హాజరైన కార్యకర్తలు, ఇన్‌సెట్‌లో గజమాలతో మంత్రి తలసాని

# బీఆర్ఎస్ అభ్యర్థులకు సకల జన నీరాజనం

నగరంలో గులాబీ గుబాళింపు



భారీ ర్యాలీలతో నామినేషన్ల దాఖలు

ఇష్టదైవం దీవెనలు.. తల్లిదండ్రుల ఆశీస్సులు

జనసంద్రం నడుమ బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు

14

**నగరంలో గులాబీ గుబాళించింది.** నామినేషన్ల దాఖలుకు నిర్వహించిన ర్యాలీలే విజయోత్సవ సభలను తలపించాయి. సర్వమత ప్రార్థనలు చేసి.. తల్లితండ్రుల ఆశీర్వాదం తీసుకుని బయలుదేరిన బీఆర్ఎస్ అభ్యర్థులకు జనం నీరాజనం పలికారు. డప్పు చప్పుళ్లు, కళాకారుల ఆట పాటలు, పటాకుల పేలుళ్లు, భారీ బైక్ ర్యాలీలతో హోరెత్తించారు. పాద యాత్రలు, ర్యాలీగా సాగుతూ భారీ జనసంద్రం నడుమ బీఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. సనత్‌నగర్ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే కృష్ణారావు, రాజేంద్రనగర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే వివేకానంద, కంటోన్మెంట్, మల్కాజిగిరి, ఉప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులు లాస్యనందిత, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డిలు భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ర్యాలీలతోనే గులాబీ అభ్యర్థుల విజయం ఖరారైందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. **- సిటీబ్యూరో, నవంబరు 9 (నమస్తే తెలంగాణ )**

## పోరు బరిలో..
## ఇక హోరాహోరీ

నేటితో ముగియనున్న నామినేషన్ల ఘట్టం

15 నుంచి 22 వరకు మంత్రి కేటీఆర్ రోడ్ షో

25న సీఎం కేసీఆర్ బహిరంగ సభ

భారీ మెజారిటీయే లక్ష్యంగా ప్రణాళికలు

11




కంటోన్మెంట్‌లో నామినేషన్ వేసేందుకు భారీ ర్యాలీతో వెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, చిత్రంలో బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్

## గెల్వలేక కాంగ్రెస్
## గూండాగిరి

దుబ్బాక మరువక ముందే ఇబ్రహీంపట్నంలో

బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వర్గీయుల రాళ్ల దాడి

ఓటమి భయంతోనే మల్‌రెడ్డి రంగారెడ్డి కుట్రలు

16

నామినేషన్ పర్వంలో నెత్తుటి మరకలు

గాయపడ్డ బీఆర్ఎస్ నేతలు, పోలీసులు

## గూడుకెళ్లి..
## గుండెను తట్టి..

రౌడీషీటర్ల కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్

మహిళా పోలీసులతో మాటా ముచ్చట

3

హార్ట్ టూ హార్ట్ టాక్ పేరుతో వినూత్న కార్యక్రమం

కుటుంబ సభ్యుల సెంటిమెంట్‌తో రౌడీషీటర్లకు కట్టడి

## వాట్సాప్ స్టేటస్ పెడుతున్నారా?
## తస్మాత్ జాగ్రత్త

జూబ్లీహిల్స్‌లో రూ. 45 లక్షలు చోరీ

కారు డ్రైవర్‌ను అరెస్టు చేసిన పోలీసులు

6